సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 28, మార్చి 2025 పేజీలు - 8

# ప్లాస్టిక్ రహిత తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం

- ఆ దిశగా సర్కారు ఆలోచన చేయడం శుభపరిణామం

- తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరికీ ఉందన్నారు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వలన పరిసరాలు అపరిశుభ్రంగా మారి కలుషితం అవుతున్నాయని ఆయన చెప్పారు. ప్లాస్టిక్ మిగతా 2లో

భారదేశంలో ఎక్కడా లేని విధంగా

# లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం

- ఈ నెల 30న హుజూర్‌నగర్‌లో సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

- సిఎం సభకు కుటుంబ సమేతంగా సిఎం సభకు తరలిరావాలి

- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హుజూర్‌నగర్,కోదాడ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు


- రాష్ట నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఉగాది నుండి భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తెల్లరేషన్‌కార్డు కలిగి ఉన్న లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఆరుకేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమారెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణ పరిధిలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30వ తేదీన సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హుజూర్‌నగర్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా మొదట పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మాణంలో 2160 సింగిల్‌బెడ్‌రూం ఇండ్లను సిఎం రేవంత్‌రెడ్డి పరిశీలించి అనంతరం రామస్వామిగుట్టకు వెళ్లే దారిలో రాజీవ్‌ప్రాంగణంలో సిఎం బహిరంగ సభ జరుగుతుందన్నారు. రేవంత్‌రెడ్డి సభకు 40 వేల మందితో జనసమీకరణ చేసేందుకు మిగతా 2లో



# విద్యార్థి దశ నుండే లక్ష్యసాధనకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

విద్యార్థి దశనుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు బోధించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్‌లో ఏర్పాటుచేసిన నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థుల తెలివితేటలను పరీక్షించారు. గణితం, సైన్స్, సోషల్, హిందీ, ఇంగ్లీష్ సబ్జెక్టులపై వివిధ రకాల ప్రశ్నలను అడిగారు. సరైన సమాధానాలు చెప్పిన పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. మిగతా 2లో

# మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతమయ్యేలా చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ధాన్యం కొనుగోలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ,సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐకెపి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్‌లో ఉన్న కమిషన్‌ను సమీక్షించాలని, కమిషన్ మొత్తాన్ని 10% జిల్లా సమాఖ్యలు, 90% గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నంబర్లు, సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటాను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరం క్యాంపులలో మౌలిక సదుపాయాలతో పాటు, పౌర సదుపాయాలను పెంచాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్లను మిగతా 2లో



సూర్య



# డ్రైనేజీ నీరు చెరువులో కలపడం అమానుషం

## ఇచ్చిన హామీల అమలులో విఫలమైన ఎమ్మెల్యే కుంభం

## బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్



బీబీనగర్, మేజర్‌న్యూస్ : ఎన్నికల ముందు బీబీనగర్ చెరువుని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతానని, చెరువులో కలుస్తున్నటువంటి డ్రైనేజీ మురుగు కాలువను దారి మళ్లించే కార్యక్రమం చేపడతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలం గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు పరచడంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ విమర్శించారు. బీబీనగర్ చెరువులో కలుస్తున్న మురుగు నీరు కాలువను అరికట్టడంలో ఘోరంగా విఫలమైన ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ గురువారం బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సంతోష రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చెరువులో కలుస్తున్న మురుగునీటి కాలువలను పరిశీలించారు. అనంతరం బీబీనగర్ గ్రామంలో పాదయాత్ర చేసి డ్రైనేజీ డైవర్షన్ కొరకు నిధులు సాధించడంలో ఎమ్మెల్యే వైఫల్యాన్ని ప్రజలకు వివరించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చుట్టూ ఇరవై గ్రామాలకు భూగర్భ జలాలు అందిస్తూ వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్న బీబీనగర్ పెద్ద చెరువును కాలుష్యం భారీ నుండి కాపాడడంలో ఎమ్మెల్యే బాధ్యతారహితంగా ప్రవర్తించడాన్ని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే కుంభం వలిగొండ మండల అభివృద్ధి పట్ల కనబరుస్తున్న శ్రద్ధ బీబీనగర్ ప్రజల ఆరోగ్యం పట్ల ఎందుకు శ్రద్ధ వహించడం లేదని ప్రశ్నించారు. బీబీనగర్ గ్రామ మురుగునీటి కాలువలను చెరువులో కలవకుండా డైవర్షన్ చేయడానికి నిధులు కేటాయించాలని, చెరువును కాలుష్యం నుండి కాపాడాలని వివిధ స్థాయి అధికారులకు, ఎమ్మెల్యేకు అనేకసార్లు పిటిషన్లు ఇచ్చినప్పటికీ చలనం లేకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీబీనగర్ చెరువు కాలుష్యంతో చేపలు చనిపోవడం వల్ల వందలాది మత్స్యకారుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని వారు అన్నారు. పర్యావరణ నిబంధనలు తుంగలో తొక్కి,వాల్టా చట్టం -2002 గాలికి వదిలేసి బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్న భువనగిరి ఎమ్మెల్యే,కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును తీవ్రంగా దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని వారు విమర్శించారు. బీబీనగర్, రంగాపురం, ఎయిమ్స్, జైనపల్లి గ్రామాల నుండి మురుగునీరు బీబీనగర్ చెరువులో కలుస్తున్నందున బీబీనగర్ మరో ఉప్పల్ చెరువుల మారే ప్రమాదం ఉన్నదని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. బీబీనగర్ చెరువు లేకుండా చేయాలనే కొందరు స్వార్ధ భూ కబ్జాకోర్ల పన్నాగాలను బిఆర్‌యస్ పార్టీ కచ్చితంగా అడ్డుకుంటుందని పిట్టల అశోక్ హెచ్చరించారు. బీబీనగర్ చెరువు కాలుష్యాన్ని అరికట్టడానికి వెంటనే తగిన నిధులు కేటాయించి డైవర్షన్ కాలువలను నిర్మించాలని,హామీ ఇచ్చిన విధంగా బీబీనగర్ పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుటకు తగిన నిధులు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. లేనిపక్షంలో ప్రజా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వం మెడలు వంచి బీబీనగర్ పెద్ద చెరువుకు పూర్వ వైభవం తీసుకురావడానికి, ఇక్కడి పర్యావరణాన్ని కాపాడడానికి బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంగల వెంకట కిషన్ రావు, మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ, ఎర్రోళ్ల కృష్ణ, దేవరకొండ శ్రీనివాస్, కట్ట నరేష్, చింతపట్ల నరహరి, వంగరి పరాకుశం, కుశంగల మురళి, బోయిన్ కృష్ణ, పంజాల ఈశ్వర్ గౌడ్, పొట్ట శ్రీనివాస్, పేరా బోయిన నరేష్, మర్రి శ్రీకాంత్, ముత్తోజు అశోక్ చారి, సోం శ్రీనివాస్ రెడ్డి మైనార్టీ నాయకులు మహమ్మద్ హుస్సేన్ మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసనల పేరుతో బిఆర్ఎస్ పార్టీ డ్రామాలు

## మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ : అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసనలు పేరుతో డ్రామాలాడుతున్నారని మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం బీబీనగర్ పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసనలు పేరుతో కార్యక్రమాలు చేపట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గోలి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరసనల పేరుతో బీఆర్ఎస్ పార్టీ డ్రామాలు చేయడం సిగ్గుచేటు అని, బిఆర్ఎస్ పాలనలోనే బీబీనగర్ పట్టణంలోని డ్రైనేజీ కాలువను బీబీనగర్ పెద్ద చెరువులో కలపడం జరిగిందని,ఎయిమ్స్ సంబంధించిన వ్యర్థ పదార్థాలను లేప్రాసి కాలనీ సమీపంలో కాల్చివేయడం జరిగాయని తెలిపారు. అప్పుడు ఎమ్మెల్యేగా పైళ్ళ శేఖర్ రెడ్డి స్థానిక సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఉన్నారని, అప్పుడు కాలుష్యాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు కాలుష్యం పేరుతో డ్రామాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండల పార్టీ అధ్యక్షునిగా పదేండ్లు కొనసాగిన వ్యక్తి, గత ఐదు సంవత్సరాల పాలన కొనసాగించిన స్థానిక ప్రజాప్రతినిధి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలియజేయడం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నన్నాళ్ళు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా గత ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇప్పుడు ప్రజా సమస్యల పేరుతో వారి అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని తిప్పి కొట్టారు. పదేళ్ల కాలంలో అసెంబ్లీలో పది నిమిషాలు మాట్లాడని శేఖర్ రెడ్డి ప్రజల సమస్యలు పట్టించుకోలేకపోవడం అందరికీ తెలుసని, నియోజవర్గంలోని అనేక సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ పరిష్కరించేందుకు కోట్ల రూపాయలు నిధులను కొట్లాడి తెస్తున్న ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డికి నియోజకవర్గంలో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక నిరసనలు పేరుతో డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలోని సమస్యల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని విమర్శించే స్థాయి అర్హత టిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ఇకనైనా డ్రామాలు మానుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో తగిన రీతిలో బుద్ధి చెప్తామని గోలి నరేందర్ రెడ్డి హెచ్చరించారు.

# లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా అందరూ రావాలని మంత్రి ఉత్తమ్ కోరారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హుజూర్‌నగర్,కోదాడ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేశామన్నారు. నియోజకవర్గాల్లో సాగు, తాగు, రోడ్లు, విద్యుత్, విద్యా,వైద్యం వంటి రంగాల అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేస్తున్నట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభలో ఆమోదించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతమయ్యేలా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

జాబితాలో తీసివేయడం భాగస్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, ఒక కుటుంబంలో ఒకరికే వృద్ధాప్య పింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపీడీవోల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలన చేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్‌తో పాటు, వారి ఆదాయ మార్గాలు పెంచుకునే విధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఆరుగురు మాస్టర్ ట్రైనర్లను గుర్తించడం జరిగిందని వీరు మండల స్థాయిలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్ బంక్‌లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెట్రోల్ బంక్‌ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించినట్టే, మండల, నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకుల వద్ద రెస్టారెంట్, మాల్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తి బజార్ వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు. సాధారణ జీవిత బీమా, ప్రమాద బీమా ల పై ఆయన సమీక్షించారు. సర్ఫ్ సీఈవో దివ్య వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# ప్లాస్టిక్ రహిత తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

వాడకాన్ని తగ్గించే విధంగా తెలంగాణ ప్రభుత్వం జూట్ బ్యాగుల వాడకంపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఇది శుభపరిణామమని ఆయన తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, సీఎస్ శాంతి కుమారి తెలంగాణ శాసన మండలిలో గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసి జ్యూట్ బ్యాగ్‌ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యాలు చేశారు.

# విద్యార్థి దశ నుండే లక్ష్యసాధనకు కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆయా తరగతి గదులలో విద్యార్థినిలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండాకాలంలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా సులభంగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో జంక్ ఫుడ్ తినవద్దని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ తక్కిన పరీక్షలను బాగా రాయాలని చెబుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని బోధించారు.

# బిజెపి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ



చౌటుప్పల్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారెంటీలను నెరవేర్చక పోవడంతో బిజెపి ఇంచార్జి తేలుకుంట్ల శ్రీధర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మసీద్ గూడెం గ్రామంలో ప్రజలలో చైతన్యం తీసుకవచ్చేందుకు మహాలక్ష్మి పథకం కింద రూ.2500లు, వృద్ధాప్య ఫించన్ల చేయూత కింది రూ.4 వేలు ప్రజలలో చైతన్యం తీసుకవచ్చేందుకు ప్రజల నుండి ప్రజాభిప్రాయ దరఖాస్తుల సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులకు రెవిన్యూ అధికారులకు,ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు అందచేస్తామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు.కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్‌యాదవ్, కట్ట కృష్ణ, కాయితి ముత్యాలు,దేవరకొండ సైదాచారి, తేలుకుంట్ల శ్రీకాంత్, దిండు భాస్కర్, వినయ్‌రెడ్డి, కొండూరు వికాస్, మోర నాగేష్, మేకల మల్లారెడ్డి, వాకిటి శివారెడ్డి, ధర్మారెడ్డి, దుర్క కృష్ణ పాల్గొన్నారు.

# గుట్ట డిపో మేనేజర్‌గా మురళీ కృష్ణ

భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్‌గా సి.ఎచ్ మురళీ కృష్ణ గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వద్ద సేవలందించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆర్టీసీ డిపో కార్మికులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి డిపో కు మంచిపేరు తేవాలని ఆయన కోరారు. నూతన డిపో మేనేజర్ మురళీ కృష్ణ కు డిపో సిబ్బంది ముత్యాలు, మనోజ్ కుమార్, శ్రీనివాస్‌లు స్వాగతం పలికారు.

# తైక్వాండో పోటీలలో గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

### తైక్వాండో విజేతలను అభినందించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు

### ఆత్మరక్షణకు, శారీరక దృఢత్వానికి తైక్వాండో దోహదపడుతుంది

### తైక్వాండో విజేతలను అభినందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు



చండూర్, మేజర్‌న్యూస్ : ఆత్మ రక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 23వ తేదీ ఆదివారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన యునైటెడ్ నలగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ -2025 పోటీల్లో చండూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థలలోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో రేయాన్, మధుశ్రీ స్వర్ణ పథకాలు, అనన్య, శ్రాగ్వి, ఆదిత్య, అరవింద్‌లు రజత పతకములను, రేవంత్, ఆయేషా అంజూమ్, యశ్వంత్, వీరజ్‌లు కాంస్య పథకాలను సాధించారు. వీరిని గురువారం గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్‌ను, సర్టిఫికెట్స్‌ను అందించి అభినందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి చండూరుకు, చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మ సైరాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, తైక్వాండో ట్రైనర్ నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు భూమి పూజ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇందుర్తి మేటి చందాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపనకై నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నగేష్ గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమములో భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు ఐతగొని అశోక్ గౌడ్, లపంగి భిక్షం, ఏరుకొండ అబ్బయ్య, ఏరుకొండ లింగస్వామి, ఐతగొని గణేష్, యాదగిరి, దొడ్డి శ్రీను, గిరి లింగం, దొడ్డి మహేష్, లపంగి శంకర్ మహమ్మద్ యాసిన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన సన్ షైన్ విద్యార్థులు



చండూర్, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి యునైటెడ్ నల్గొండ డిస్ట్రిక్ట్ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలలో స్థానిక సన్ షైన్ పాఠశాలకు చెందిన విద్యార్థి దాచెపల్లి వెంకట్ సాయి అత్యుత్తమ ప్రదర్శన కనబరచి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకం గెలుపొందాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న వారిని అభినందిస్తూ సన్షైన్ విద్యార్థులు చదువులతో పాటు ఆటలలో కూడా అగ్రస్థానంలో రాణిస్తారు అనడానికి గతంలో జరిగిన తైక్వాండో పోటీలలో మూడు సార్లు బంగారు పథకం రెండు సార్లు కాంస్య పథకం సాధించిన వెంకట్ సాయి పట్టుదలే నిదర్శనమని అన్నారు. అదేవిధంగా తైక్వాండో ఆత్మరక్షణలో భాగం మాత్రమే కాదంటూ మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తూ భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కరాటే పోటీలో తెలంగాణ రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నప్పటికీ క్రమశిక్షణ, చురుకుతనం, క్రీడా స్ఫూర్తిని ఉన్నత స్థాయిలో ప్రదర్శించిన సన్ షైన్ విద్యార్థులను బహుమతులు వరించాయని, అదేవిధంగా ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కలిగి ఉండడం ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ ప్రిన్సిపల్ రవికాంత్, ప్రవీణ్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు కోదాడలో ఉచిత వైద్య శిబిరం

### వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన డిఎంహెచ్ఓ కోటచలం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టూట్ ఆధ్వర్యంలో నేడుఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ దశరథ నాయక్ గురువారం తెలిపారు. కాగా వైద్య శిబిరం ఏర్పాట్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటచలం పరిశీలించారు. గర్భాశయం, బ్రెస్ట్, లంగ్స్ ,జీర్ణాశయం సంబంధిత అవయవాలకు సోకే క్యాన్సర్ కు సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోరి, డాక్టర్లు, శ్రీరంగం లక్ష్మణ్, వైష్ణవి, హెడ్ నర్స్ మంగమ్మ ఉన్నారు.

# పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున రెండుసార్లు కోదాడ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన పద్మావతి రెడ్డికి త్వరలో చేపట్టబోయే మంత్రివర్గం విస్తరణలో చోటు కల్పించాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పలువురు మాజీ



కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అత్యంత భారీ మెజార్టీతో గెలిచిన ఏకైక మహిళ పద్మావతి రెడ్డి అని, కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనీ కంచుకోటగా నిలపడంలో ఆమె కృషి ఎంతో ఉందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ముందుండి ఆదుకుంటడమే కాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రస్థానంలో అభివృద్ధిలో నిలబెడుతున్న పద్మావతి రెడ్డి మంత్రి పదవికి అర్హు రాలని వారు అన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు కట్టే బోయిన జ్యోతి శ్రీనివాస యాదవ్, సుశీల రాజు, షాబుద్దీన్ కర్రి శివ సుబ్బారావు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల హామీ మేరకు అర్హులైన

# మహిళలందరికీ 2500 ఇవ్వాలని బిజెపి డిమాండ్



చండూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా ఆసరా పెన్షన్లు 4000 రూపాయలు, మహాలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలందరికీ ప్రతినెలా 2500 రూపాయలు ఇవ్వాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను నెలల గడుస్తున్నా ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుచేయకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు, 6వ వార్డు, 2వ వార్డు లలో అర్హత కలిగిన పెన్షన్ దారులు, మహిళల నుండి దరఖాస్తులను స్వీకరించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అర్హులందరితో కలిసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట త్వరలో ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టి, మొండి చెయ్యి చూపెడుతున్న కాంగ్రెస్ పాలనపైన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, 214 బూత్ అధ్యక్షులు బోడ ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ నాయకులు సోమ శంకర్, వేముల పవన్ కళ్యాణ్, తడకమళ్ళ శ్రీధర్, చిట్టిప్రోలు వెంకటేశం, భూతరాజు స్వామి, ఇరిగి ఆంజనేయులు, గండు శ్రీకాంత్, పున్న అరుణోదయ, నరసింహ, రాము, సోమ రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్‌మెట్‌కు ఆర్థిక సాయం



కనగల్,మేజర్‌న్యూస్ః మండలంలోని చినమాదారం గ్రామానికి చెందిన వట్టికోటి ఎల్లేశం ఇటివల కాలంలో రైలు ప్రమాదంలో మృతి చెందాడు.గురువారం ఆయన దశదిన కర్మను పురస్కరించుకుని తోటి క్లాస్‌మెట్‌లు(2002-03బ్యాక్ చెందిన) మేము సైతం అంటూ తోడుగా నిలిచి స్నేహితులు ఎల్లేషం కుటుంబ సభ్యులకు రూ.60వేలను అతని కుతూరు పేరుమీద ఫీక్స్‌డ్ డిపాజీట్ చేసి ఎల్లేశం భార్య శ్రీలతకు అందచేసారు.కార్యక్రమంలో వట్టికోటి దుర్గ,అంజీ,సైదులు,శంకర్,రమేష్, తదితరులు పాల్గోన్నారు.

# నాగారం గ్రామ పాఠశాలను సందర్శించిన ఎంఈవో భాస్కర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నాగారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నంత పాఠశాలను ఎంఈవో సుంకోజు భాస్కర్ గురువారం సందర్శించి విద్యార్థుల విద్య ప్రమాణాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులను అభినందిస్తూ ఏడవ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్స్ బహూకరించడం జరిగింది. భవిష్యత్తులో కూడా తన వంతు సహకారం ఉంటుందని విద్యార్థులు వీటిని ఉపయోగించుకోవాలని, ఉన్నత విద్యను అభ్యసించాలని, విద్యకు, ఆటలకు, అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి ఉపాధ్యాయులు గులాం జిలాని, జి. స్వామిరాజు, ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన పైళ్ల వెంకట్ రెడ్డి శాలిని దంపతులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన పోలేపల్లి బాలమ్మ అనారోగ్యంతో మరణించింది ఆమె కుటుంబ సభ్యులకు తన తల్లిదండ్రులు కీ శే పైళ్ల సత్యనారాయణ రెడ్డి-రమణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు పైళ్ల వెంకట్ రెడ్డి-శాలిని దంపతులు 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, వరకాంతం రాజేందర్ రెడ్డి, మారోజు పాండు రంగయ్య,పాల సంఘం చైర్మన్ తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మంచోజు పరిపూర్ణ చారి, మొగిలిపాక నర్సింహా, పోలేపల్లి స్వామి, పోలేపల్లి హంసమ్మ, ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఎలిమినేటి జంగారెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కందుల ముత్తి లింగమ్మ గురువారం ఆకస్మతుగా మరణించింది మృతురాలి కుటుంబ సభ్యులను ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి ఏజేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన 5000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాసం కోసం

# ప్రతి ఒక్క నిరుద్యోగి దరఖాస్తు చేసుకోవాలి

### - మైసోళ్ళ ప్రవీణ్ కుమార్

### మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో 6 వేల కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమా ర్ రెడ్డికి వలిగొండ మండల యువజన కాంగ్రెస్ తరపున మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యా యానికి గురైన నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొక వైపు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం సబ్సిడీతో రుణాలు అందించడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. దీనికి సహకరించిన క్యాబినెట్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఇన్చార్జిలకు, బీసీ కమిషన్ చైర్మన్, ఎస్సి కమిషన్ చైర్మన్‌లకు యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి

# దేవాలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి గురువారం దేవస్థానం ఆవరణలో దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇనిస్పెక్టర్ వెంకటలక్ష్మి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డిలు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం నూతన పాలకమండలి కృషి చేయాలని దేవాలయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీరామనవమి, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి దేవాలయ ప్రతిష్టను పెంచాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం చైర్మన్ గంజి అశోక్, డైరెక్టర్లుగా ఎడవెల్లి శివలక్ష్మి, రవ్వ నరేందర్, కల్వల లింగస్వామి, మల్లం హరిప్రసాద్, పోగులకొండ ఆదిత్య శర్మ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్ గౌడ్ కాసుల వెంకన్న కొండూరు సాయి గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి, బత్తెపు అంజయ్య, మల్లం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కల్యూరి చంద్రయ్య, వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉక్కుర్తి చంద్రయ్య, బూడిద పాపయ్య, బూడిద బిక్షమయ్య, ఎడవల్లి మల్లేశం, పరకాల ముత్యాలు, పిట్టల గణేష్, మాజీ చైర్మన్ నానమాల ఉప్పలయ్య, గంజి రామకృష్ణ, చిట్టోజు వెంకట నారాయణ చారి, సీత శంకర్, బొమ్మ నరసింహ, కొడితల విజయ, బూడిద సుగుణమ్మ నరసింహ, ఎడవల్లి నరసింహ, కడవేరు యాదగిరి, వేముల మణికాంత్, చేగూరి హరిప్రసాద్, బొడిగ చంద్రమౌళి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు

# సంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలి

### జిల్లా అధ్యక్షులు పందిరి సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలని జిల్లా అధ్యక్షులు పందిరి సైదులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ అనువోజు వెంకటేశం, దరువు అంజన్న, నకిరేకంటి కిరణ్‌ల ఆదేశానుసారం, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వనం లింగయ్య ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కళాకారులు కాళ్లకు గజ్జలు కట్టి, భుజాన గొంగడి వేసుకొని, కడుపులు మాడ్చుకొని ఇల్లు వాకిలి వదిలి, రాత్రనక పగలనక తమ ఆటపాటలతో తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు ఉద్యమ నిరుద్యోగ కళాకారుల పాత్ర మరువలేనిది అన్నారు. దాని ఫలితంగా నిజమైన ఉద్యమ కళాకారులకు కేసీఆర్ ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. కళాకారులకు తినడానికి తిండి లేక ఉండటానికి గూడు లేక భార్య పిల్లలు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వనం లింగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నిజమైన కళాకారులకు తప్పకుండా ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంలో ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగ ఉపాధి కల్పించాలని నిండు శాసనసభలో మాట్లాడిన సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుకి మరియు మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి నల్లగొండ జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల తరఫున కళాభివందనాలు తెలియజేశారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి భీం ప్రసాద్,మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రడం నర్సింగరావు, నియోజకవర్గ నాయకులు శివరాత్రి రాములు, గంట నగేష్, మేడి సైదులు, గోస్కొండ మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్‌ల దాఖలాలు




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః స్థానిక న్యాయవాద బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా గురువారం అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలాలు చేశారు. అధ్యక్షులుగా బాల్యం వెంకటచలపలి, ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్‌రెడ్డి, కోశాధికారిగా జల్ల రమేష్, స్పోర్ట్స్‌కల్చరల్ సెక్రటరీగా శ్రీశైలం,మహిళా ప్రతినిధిగా నకిరేకంటి జ్యోతి, మమహ్మద్ ఖయ్యూమ్, కిరణ్‌లు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, రాధాకృష్ణన్‌రావు ఒక ప్రకనటలో తెలిపారు. నామినేషన్లను శుక్రవారం పరిశీలించనున్నట్లు తెలిపారు. ఉపసంహరణకు తుది గడువు ఏప్రిల్ 1వ తేదీ, ఎన్నికల లెక్కింపు ఏప్రిల్ 3వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : నిరుపేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను గురువారం ఆయన కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. యరగ0డ్లపల్లి గ్రామానికి చెందిన ఏడుదొడ్ల బాల్రెడ్డి 19.000, తోడేటి యాదయ్య 60.000,బట్లపల్లి గ్రామానికి చెందిన సురిగి చంద్రమ్మ 48.000, కేశగోని నారాయణ 19.000 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆపదలో ఉన్న నిరుపేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీను యాదవ్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, మాజీ ఎంపిటిసి వెంకటపేట బాలయ్య, మాజీ సర్పంచులు మాస నీలిమ చంద్రశేఖర్, పాక నగేష్ యాదవ్, జంగిలి రవి ఐతపాక జంగయ్య, నక్క తిరుపతయ్య, మల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల రాములు గౌడ్, మాధగోని మహేష్ గౌడ,మేతరీ శంకర్, బడేటి వెంకటేష్, సెలుఓజు భిక్షమాచారి, గ్యార వెంకటేష్, లపంగి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిసిపి ఆకాంక్ష యాదవును సన్మానించిన నాయకులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా నూతన డిసిపి ఆకాంక్ష యాదవ్‌ని డిసిపి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినారు.బట్టు రామచంద్రయ్య, కొడాలి వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున,రాజకీయ ఒత్తులకు లోన్‌అవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, డాల్ఫిన్ హొటల్,స్వర్ణ గిరి రోడ్డు క్రాస్ వద్ద ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో బిఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య సామాజికవేత్త కొడారి వెంకటేష్, ఎడ్ల మహాలింగం,శరత్ యాదవ్, ధనంజన్న, మధు, సాయిరాం, శంకర్,వంశీ, హరికృష్ణ గౌడ్, మహేష్ పాల్గొన్నారు.

# ఉద్యమనేత మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

## మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఉద్యమనేత, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 20 సంవత్సరాలకు పైగా పనిచేసిన, తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌కు మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించి, మంత్రివర్గంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన



మందుల సామేల్‌కు మంత్రి పదవి రావడం ద్వారా అన్ని రకాలుగా వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని, తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలను దృష్టిలో ఉంచుకొని మందుల సామేలు గెలుపు మెజారిటీని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తుంగతుర్తి ప్రజలకు, మందుల సామేల్‌కు న్యాయం చేసి తుంగతుర్తి అభివృద్ధికి బాటలు వేయాలని ఆకాంక్షించారు.

# భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మన గ్రోమోర్ కేంద్రం, ఐసిఐసిఐ బ్యాంకు ఒప్పందంతో ఇచ్చే వ్యక్తిగత భీమా సౌకర్యాన్ని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మన గ్రోమోర్ డిజీవో బొడ్డుపల్లి అంజయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని గ్రోమోర్ కేంద్రం వద్ద విలేకరులతో మాట్లాడుతూ రైతులతో పాటు సామాన్య ప్రజలు కూడా 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వయస్సు వరకు అర్హులని తెలిపారు. సంవత్సరానికి కేవలం 100 రూపాయలు చెల్లిస్తే రోడ్డు చాలు ప్రమా దం, పిడుగుపాటు, పాము కాటు, విద్యుత్ షాక్ వంటి నాలుగు విదాలుగా ప్రమాదం జరిగి మరణిస్తే రెండు లక్షల రూపాయలు మన గ్రోమోర్ సెంటర్ చెల్లిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం

## టిఆర్ఎస్ కేవి ప్రీమియర్ కంపెనీ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రీమియర్ కంపెనీ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని టిఆర్ఎస్కెవి సీనియర్ నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్ప్లోజింగ్ కంపెనీ ఆవరణలో బిఎంఎస్, టిఆర్ఎస్ కెవి గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న ప్రీమియర్ కంపెనీలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్నాయని ఆ ఎన్నికల్లో బిఎంఎస్ బలపరిచిన టిఆర్ఎస్ కే విని అత్యధిక మెజార్టీతో విజయం సాధించేలా కార్మికులు ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో తాము కార్మికులకు మంచి వేతన ఒప్పందం చేశామని ఈసారి అంతకుమించిన కార్మికులకు సంతృప్తికరమైన వేతన ఒప్పందం చేస్తామని అన్నారు. అదేవిధంగా కంపెనీలో కార్మికులకు ముఖ్యంగా మహిళలకు మౌలిక వసతుల ఏర్పాటు అధునాతన వసతులతో క్యాంటీన్ ఏర్పాటును చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్మికులకు ఎల్ టి ఏ ఇతర అలవెన్సులు పెద్ద ఎత్తున పెంపొందించేలా కృషి చేస్తామని అన్నారు. గతంలో తాము కార్మికులకు మంచి హెల్త్ ఇన్సూరెన్స్ ను అందించమని ఈసారి ఏడు లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ ను అందిస్తామని అన్నారు. తాను తన సొంత నిధులతో కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ ను కొరకు డబ్బులు కట్టానని గొంగిడి మహేందర్ రెడ్డి ప్రకటించారు. భవిష్యత్తులో కూడా తాను కార్మికుల పక్షాన వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఎల్టిఎ అదేవిధంగా పండుగ సెలవులు, ఎస్ ఎల్ లీవులు పెంపొందించేలా కృషి చేస్తామని అన్నారు. బిఎంఎస్, టిఆర్ఎస్ కెవి రెండు యూనియన్లో ఐక్యంగా పనిచేసే ఎన్నికల్లో విజయం సాధించాలని కార్మికులకు పిలుపునిస్తున్నామని అన్నారు. రెండు యూనియన్లో కూర్చొని కార్మికులకు మంచి సంతృప్తికరమైన వేతన ఒప్పందం బాధ్యత తమదేనని అన్నారు. సమావేశంలో యూనియన్ల నాయకులు చెన్నకేశవులు, రాంబాబు యాదవ్, రాజిరెడ్డి, జలంధర్, రామచంద్రారెడ్డి, నర్సింహులు, నాగేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జోగి రెడ్డి, పాండు, శ్రీశైలం, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.




# నూతన గుట్ట డిపో మేనేజర్‌గా మురళీ కృష్ణ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్‌గా సి.ఎచ్ మురళీ కృష్ణ గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వద్ద సేవలందించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆర్టీసీ డిపో కార్మికులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి డిపో కు మంచిపేరు తేవాలని ఆయన కోరారు. నూతన డిపో మేనేజర్ మురళీ కృష్ణ కు డిపో సిబ్బంది ముత్యాలు, మనోజ్ కుమార్ , శ్రీనివాస్ లు తదితరులు స్వాగతం పలికినారు.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హొమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా. 39,62,875.

# రామడుగు పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ



హాలియా, మేజర్‌న్యూస్ : రామడుగు పాఠశాల లో కీర్తిశేషులు లింగంపల్లి సుశీల జ్ఞాపకార్థం మనవడు కొప్పోలు జగన్ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ. మధ్యాహ్న భోజనానికి ఉపయోగించుటకు వీలుగా స్టీలు ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట మధుసూదన్ , ఉపాధ్యాయులు మద్దెల ప్రసాద్, లింగంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చట్టం ముందు అందరు సమానులే..

## జిల్లా అదనపు సెషన్ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు

## తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు..

## కామాందుడికి 27 ఏళ్లు జెలు శిక్ష : న్యాయమూర్తి రోజా రమణి

కనగల్, మేజర్‌న్యూస్ : గుర్రంపొడ్ మండల పరిధిలో యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి గర్భవతిని చేసిన కనగల్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన చెనగాని జగన్‌కు జిల్లా అదనపు సెషన్ ఎస్సీ,ఎస్టీ కోర్టు న్యాయ మూర్తి రోజారమణి సంచలన తీర్పును గురువారం ఇచ్చారు..నిందుతుడు జగన్‌కు 27ఎళ్లు జైలు శిక్షను అమలు చేయడం ఇది నెరస్థులకు చెప్పపెట్టుఅని కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన కనగల్ మండల ప్రజలను ఉద్ధేశించి మాట్లాడుతూ ముఖ్యంగా యువతి,యువకులు క్ష ణిక అవేశానికి లోను కాకుండా ,భవిష్యత్తును నాశనం చేసుకునే దారుణ చర్యల్లో పాల్గోన వద్దని సూచించారు.చట్టాలు పకడ్బందిగా అమలు చేయబడుతాయని, అత్యాచారం,మోసం,మహిళలపై అఘాయిత్యాలు,చీటింగ్‌లకు పాల్పడితే వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉంటూ చట్టాన్ని గౌరవిస్తు,న్యాయాలను కాపాడాలన్నారు.సమాజంలో మంచి పౌరులుగా ప్రతి ఒక్కరు జీవించాలని కోరారు.చట్టం ముందు అందరు సమానమే..చట్టం ఎవ్వరికి చుట్టం కాదు..తస్మాత్ జాగ్రతని హెచ్చరించారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన



తుంగతుర్తి మేజర్ న్యూస్ : ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్ మండల కేంద్రంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలపై, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి డ్రగ్స్ మత్తు మందులపై, పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. హెడ్ కానిస్టేబుల్ వెంకయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై, ఆన్‌లైన్ బెట్టింగ్స్, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూళ్లలో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డు వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావోద్దు, మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగంగా ప్రయాణించవద్దు అని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ బాలుర గురుకుల ప్రిన్సిపాల్ ఉమారెడ్డి, కానిస్టేబుల్ రవికుమార్, రమేష్, సాయి, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, ఈశ్వరచారి, కృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రివర్గంలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో ఓయూ వేదికగా తెలంగాణ విద్యార్థి లోకానికి నాయకత్వం వహించింది కూడా మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన బిడ్డలేనన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన మొదటి ప్రభుత్వం నుండి నేటి వరకు అన్ని ప్రభుత్వాలు మాదిగలను వాడుకుని మోసం చేస్తున్నాయని అన్నారు. మాదిగ ఉపకులాలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఇప్పటికైన అసలైన మాదిగ బిడ్డలకే మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆటో ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో డ్రైవర్ మృతి



చింతలపాలెం,మేజర్‌న్యూస్ః ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని గాంధీనగర్ గ్రామపరిధిలో చోటు చేసుకుంది.గురువారం ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట పట్టణానికి చెందినటువంటి తాటికొండ నగేష్ (40) పేపర్ ట్రాన్స్‌పోర్ట్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రోజువారి లాగానే ఉదయం పేపర్‌ను ఆటోలో తీసుకవస్తున్నారు.దొండపాడు నుండి చింతలపాలెంకు వస్తున్న క్రమంలో గాంధీనగర్ తండా వద్ద ఎదురుగా వస్తున్నటువంటి ట్రాక్టర్‌ను గమనించక పోవడంతో అదుపు తప్పి ట్రాక్టర్ వెనుక భాగం ఆటో ఢీకొనడంతో తాటికొండ నగేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి.దీంతో స్థానికులు 108 కు సమాచారం అందించడంతో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తీసుకవెళ్లారు.అక్కడ పరిస్థితి విషమించ డంతో సూర్యాపేట ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకవెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య ఆరు సంవత్సరాల కుమారుడు,తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండటంతో నగేష్ మృతితో సూర్యాపేటలోని తన నివాసంలో విషాదఛాయలు అలుము కున్నాయి.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రేవూరు గ్రామంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో సిసిరోడ్డు నిర్మాణ పనులకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిపి కొట్టే సైదేశ్వర రావు,శెట్టి రామచంద్రరావులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాధం సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, భూతం సత్యనారాయణ, మధు, ముత్తినేని రమేష్,భార్గవ్, రావిళ్ల గోవర్ధన్, పెంటేలప్రసాదరావు,రంగా లక్ష్మీ నారాయణ, శ్రీను,కృష్ణ, అజయ్, పుల్లయ్య, సాధం కోటయ్య, మెండె సీతయ్య, ధర్మారెడ్డి, వెంకటేశ్వరరావు,పసుపులేటి నర్సింహారావు,నారాయణ,షేక్ తనీషా, గురువారెడ్డి, నాగబాబు,సామినేని నాగేశ్వరరావు, గణేష్, గంగాధర్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటం బహూకరణ

అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : తెలంగాణ స్టేట్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సిహెచ్.అవిలయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని స్థానిక అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అవిలయ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాయడం వల్లే మనం స్వేచ్ఛగా మన యొక్క హక్కులను సద్వినియోగం చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరుశరాములు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గోరు బోలి (లంబాడా) భాషకు రాజ్యాంగ గుర్తింపు కోసం

# తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన సందర్భంగా, లంబాడా సంఘాల తరపున లంబాడా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గోరు బోలి భాష లంబడాల సంపదని, ఈ భాషకు రాజ్యాంగ గుర్తింపు కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం లంబాడా భాషా మాట్లాడే ప్రజలకు, భావితరాలకు గొప్ప గౌరవని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భాష పరిరక్షణకు, అభివృద్ధికి ఇది కీలకమైన ముందడుగని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ తీర్మానానికి మద్దతు అందించడం భాషా హక్కుల పరిరక్షణలో ప్రాముఖ్యత వహిస్తున్నదని పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, గోరు బోలి భాషకు రాజ్యాంగ గుర్తింపు కల్పించాలని లంబాడా సంఘాల ప్రజాప్రతినిధులు, భాషా ప్రేమికుల తరుపున విజ్ఞప్తి చేశారు.

## పాల్వాయి మేకల రమణమ్మని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన

# బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలం, పాల్వాయి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మేకల వెంకన్న గారి అమ్మగారు మేకల రమణమ్మ గారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి పాండన్న. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటాపురం అచ్చాలు,ఉప సర్పంచ్ గిరి రమేష్ బీఆర్ఎస్ నాయకులు,మాలె పర్వతరెడ్డి,జోగు వెంకన్న, యాదవ్ సంఘం అధ్యక్షుడు నడ్డి యాదగిరి యాదవ్,గిరిశివ,గోగు రమేష్,గిరి శ్రీకాంత్, కట్టెబోయిన యాదయ్య, బయ్య వెంకటయ్య, బుడిగ యాదయ్య,విష్ణు, పులకరం అంజయ్య,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు పాల్వాయి గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెళ్లి పేరుతో యువతిని గర్భవతి చేసిన యువకుడికి 27 ఏళ్లు జైలు శిక్ష

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : కామాంధుడికి 27ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ నల్గొండ జిల్లా అదనపు సెషన్, ఎస్సి ఎస్టీ కోర్టు న్యాయమూర్తి రోజా రమణి గురువారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే గుర్రంపోడు మండలం శాగాజిపురం గ్రామానికి చెందిన దళిత యువతి శశికళను 2019లో కనగల్ మండలం పర్వతగిరి కి చెందిన నల్లబోతు జగన్ పెళ్లి చేసుకుంటానని చెప్పి గర్భవతిని చేసి మోసం చేశాడు. దాంతో యువతి గుర్రంపోడు పోలీసులకు పిర్యాదు చేసింది.విచారణ చేపట్టిన పోలీసులు కోర్టుకి తగిన సాక్ష్యాధారాలు సమర్పించారు. వాదోపవాదాలు ముగిసిన అనంతరం కోర్టు గురువారం తీర్పుని వెలువరించింది. అత్యాచారం చేసినందుకు పదేళ్ళు జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమాన,దళిత యువతిని మోసం చేసినందుకు పదేళ్ళ జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా, దళిత యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసినందుకు గాను మరో ఏడేళ్ళు జైలు శిక్ష, వెయ్యి జరిమానా మొత్తంగా 27 ఏళ్ల జైలు శిక్ష, 3వేల రూపాయల జరిమానా విధించారు.

# సిఎం సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్

## – ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం పంపిణీ చేసేందుకు ఈ నెల 30న హుజూర్‌నగర్‌కు వస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి వస్తున్న సందర్భంగా గురువారం సభ ఏర్పాట్లను రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ ఉండేలా హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలని, తాగునీరు చల్లనీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్‌ను నియంత్రించాలని పార్కింగ్ స్థలాలకు అప్రోచ్ రోడ్డు రేపటిలోగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయం నందు అధికారులతో సమావేశం నిర్వహింమచారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రజలకు కేజీకి 40 రూపాయలు చొప్పున కొనుగోలు చేసి దొడ్డు బియ్యం పంపిణీ చేయడం పట్ల రూ. 8 వేల కోట్లు ఖర్చు పెట్టిన వాటిని ప్రజలు తినకుండా దుర్వినియోగం పరుస్తున్నార న్నారు. సిఎంతో కలసి సన్న బియ్యం పంపిణీ చేస్తే తింటారని ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ వలన రాష్ట్రంలో 84 శాతం మందికి లబ్ధి చేకూరుతుందని ప్రతి ఒక్కరు సన్న బియ్యం తింటారని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌పి నరసింహా, అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవోలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, వేణుమాధవరావు, డిఎస్ రాజేశ్వర్, డిఎం ప్రసాద్, తహసీల్దార్ నాగార్జు నరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామికి సుప్రభాత సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకు వచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అష్టలక్ష్మి మండపంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనం ను నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం. స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు, వడ, తదితర పిండి వంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంత రహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# విజేతలకు డిఎస్పి చేత బహుమతుల ప్రధానోత్సవం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలో మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు, పీఈటీలకు, కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ల ను డీఎస్పీ చేత ఘనంగా సన్మానించారు. ప్రభుత్వానికి ఎంతో కాలం సేవలందించి పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ కోదాడ పెన్షనర్ల సంఘం అనేక కార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని కోదాడ సంఘం చేపడుతున్న కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు అనుసరిస్తున్నారని తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా పెన్షనర్లు సంఘంలో చేరి సామాజిక సేవా కార్యక్రమల్లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ రెడ్డిని శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్చి నెలలో జరుపుకునే పెన్షనర్ల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య కార్యదర్శి సుబ్బయ్య రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని రంగారావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబు, సోమయ్య, రఘు వరప్రసాద్, శోభ, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని

# బిజెపి ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని నిరసిస్తూ గురువారం మండలంలోని చల్మెడ, కలవల పల్లీ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ టీం అధ్యక్షులు కర్నాటి శేఖర్, కొత్తపెల్లి శంకర్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం మండల అధ్యక్షులు పెంబళ్ల జానయ్య జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు మహాలక్ష్మి పథకం క్రింద రూ. 2500/- వృద్ధులకు పింఛన్లు రూ. 4000/- చదువుకునే విద్యార్థులకు స్కూటీలు, పెళ్లి అయిన ఆడ బిడ్డలకు తులం బంగారం, రైతు భరోసా, మరియు రెండు లక్షల లోపు రుణమాపి చేస్తాం అని మాయమాటలు చెప్పి ఇప్పటికీ వరకు ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా ప్రతి రోజూ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి స్థానిక మండల తహసీల్దార్‌కి, జిల్లా కలెక్టర్‌కి భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, సీనియర్ నాయకులు పర్నె అంతిరెడ్డి, బొలుగూరి రమేష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్, మండల ఉపాధ్యక్షులు బొలుగురి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు దాం విష్ణు, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి స్వామి ఓడిగా, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్, బూత్ అధ్యక్షులు నందిపాటి శంకర్, పగిళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాదికి ముందే చేయూత ఫించన్లు పంపిణీ చేయాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఉగాది కంటే ముందే పింఛన్లు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం పట్టణంలోని పోస్టాఫీస్ కార్యాలయం నందు ఫించన్ దారులతో కలసి ఆయన మాట్లాడారు. నెల పూర్తి కావస్తున్నా ఇప్పటి వరకు ఫించన్‌కు సంబంధించిన నిధులు జిల్లాకు విడుదల చేయలేదని, రాష్ట్రంలో అనేక జిల్లాలకు నిధులు విడుదల అయినప్పటికి సూర్యాపేట జిల్లాకు నిధులు విడుదల చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సిఎం సహా ప్రతినెల 1వ తేదీన లక్ష లాది రూపాయల జీతాలు తీసుకుంటూ దివ్యాంగులు, వితంతవులు, వయోవృద్ధులకు ఇచ్చే రూ. 2వేలు ఇవ్వకుండా నెల చివరిదాక వారిని అరిగోస పెడుతున్నారని ఇది ప్రభుత్వానికి తగదని హితవు పలికారు. గత ఎన్నికల సమయంలో ఫించన్లు రెట్టింపు చేస్తామన్న ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రెడ్డిపల్లి భిక్షం, పోలగాని లచ్చయ్య పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాల కన్వీనర్‌గా డాక్టర్ కంకల ఏలేందర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : మూటకొండూరు మండల కేంద్రానికి చెందిన ఓయు, జేఏసి నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కంకల ఏలేందర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుగా తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలకు ఉత్సవ కమిటీ సభ్యుడిగా ప్రభుత్వం నియమించిన సందర్భంగా డాక్టర్ కంకల ఎలేందర్ కు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపినారు.